# <u>DISTRICT LEVEL RASTRIYA BAL VAIGYANIK PRADARSHINI -2023</u>

## <u>WINNER-2023-24 (10th April, 2024)</u>

## <u>CLEANSWIPE</u>

V.Yashish Royal of Class X D was awarded 1st position in District Level Rastriya Bal Vaigyanik Pradarshini 2023-24, was selected for the State level in the senior category. (Theme-Lifestyle Environment) .

The idea of Cleanswipe stands for helping the GHMC workers who put a lot of effort in cleaning the garbage, and also to avoid back ache issues when they have to pick up the trash. It is a simple device attached with two bamboo sticks intersected with each other at the centre and a flat pan attached at the bottom with an electric switch operation using a battery system to turn it on and off.

Turning on the switch, the two dust holders would come together which would collect the garbage and on turning it off, the dust would get released in a particular area .The device would definitely save time and is energy efficient too.

Sincere thanks to Ms.Rachana Ma'am (My mentor) for the continuous guidance and support throughout this journey. I also thank our Vice- Principal, Ms.Nagaveena Ma'am, Principal,Ms. Vinitha Ma'am and the School Management for their relentless efforts and encouragement.



**విద్యార్థులకు మెమెంటోల అందజేత**

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లా స్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక్ ప్రదర్శనలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు డీఈవో ఆర్.రోహిణి మెమోంటో, ప్రశంసాపత్రాలను అందించారు. జనవరి 18, 19 తేదీల్లో ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ కనబర్చిన ఏడు మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలకు ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని, ప్రతియేటా పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కేంద్ర సాంకేతిక మండలం రాష్ట్రీయ బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శన నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వైజ్ఞానిక్ ప్రదర్శనను విజయవంతం చేసిన డీఎస్‌వో ధర్మేందర్ రావ్‌ని డీఈవో అభినందించారు. అనంతరం డీఎస్‌వో ధర్మేందర్ రావ్ మాట్లాడుతూ సైన్స్ పట్ల విద్యార్థులకు ఆసక్తి పెంపొందించేందుకు, వారిలో దాగివున్న ప్రతిభను వెలికితీసేందుకు ఈ సైన్స్ ఫెయిర్ ఎంతో దోహదం చేస్తుందని చెప్పారు. జూనియర్ కేటగిరిలో విజేతలుగా హిఫ్జా సుల్తానా, మహిరా కౌసర్, (సారా ఫాతిమా గైడ్ టీచర్, నియా రోసరీ హై స్కూల్, గోల్కొండ మండలం), వివేకానంది విమల్ (అక్షత్ గైడ్ టీచర్, జీహెచ్‌ఎస్ గౌలిగూడ), వంశీ, అభిరామ్ (చందన, గైడ్ టీచర్, జీహెచ్‌ఎస్ ఎస్‌బీటీ నగర్), నూతన్ శ్యామ్ (కె.రేవతి గైడ్ టీచర్, బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్) నిలిచారు.

సీనియర్ కేటగిరిలో విజేతలు భారత్ ముప్పర్ల జెట్టి రోషన్, భార్గవి, హిట్టి ప్రేక్షా (సుధా శ్రీనివాసన్ గైడ్ టీచర్ సిస్టర్ నివేదిత హై స్కూల్ అమీర్‌పేట్), వి.ఆశిష్ రాయల్ (రచన రామన్ గైడ్ టీచర్, పి ఓబుల్ రెడ్డి పబ్లిక్ స్కూల్), సత్యసాయి కౌశిక్, (ఫారాజానా బేగం, గైడ్ టీచర్, సుజాత హై స్కూల్, నాంపల్లి) నిలిచారు. టీచర్ టీఎల్‌ఎం కేటగిరిలో సుధా శ్రీనివాసన్, సిస్టర్ నివేదిత స్కూల్, సెమినార్ కేటగిరిలో.. హఫ్సా షహ యుదా (ఫారాఖాన్, గైడ్ టీచర్ సన్ రైస్ హైస్కూల్, ఆసిఫ్‌నగర్) నిలిచారు.

Date: 16/04/2024, Edition: HYDERABAD, Page: 1












